
విడుదలవుతున్న వరద

15 గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల

• 76,429 క్యూసెక్కుల నీరు మంజీరాలోకి..

నిజాంసాగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టు 15 వరద గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతునే ఉంది. మంజీరా నది ద్వారా లక్షా 3 వేల 715 క్యూసెక్కుల వరద నీరు వస్తూనే ఉంది. నీటి పారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు 15 వరద గేట్ల ఎత్తివేతను కొనసాగిస్తూ 76 వేల 429 క్యూసెక్కుల వరద నీటిని మంజీరా దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు వీఆర్ నెంబర్ -4లోని ఆరు గేట్లు, వీఆర్ నెంబర్ - 5లోని నాలుగు గేట్లు, 20 వరద గేట్లలోని ఐదు గేట్ల ద్వారా నీటిని మంజీరాకు వదిలేస్తున్నామని నిర్వాహణాధికారి సాకేత్ తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1405 అడుగుల గాను 1402.62 అడుగులు నీటి మట్టం నిల్వ చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును తిలకించడానికి సందర్శకులు వస్తూనే ఉన్నారు.

రోడ్లకు మరమ్మతులు


తలమడ్లలో రోడ్డు మరమ్మతుల పనులు చేపడుతున్న దృశ్యం

రాజంపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని తలమడ్ల, ఆరేపల్లి గ్రామాల మధ్యలో బుధవారం రోడ్డు మరమ్మతు పనులు ఆర్అండ్బీ అధికారులు చేపట్టారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు పూర్తిగా బురదమయం కావడంతో గ్రామాల కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

జిల్లాలో 30, 30(ఏ) యాక్ట్

కామారెడ్డి టౌన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని నెలరోజుల పాటు పోలీసు యాక్ట్ 30, 30(ఏ) అమలులో ఉంటుందని ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అనుమతి లేకుండాపై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.


మాంసం విక్రయదారులకు నోటీసులు అందిస్తున్న సిబ్బంది

మాంసం విక్రయించొద్దని నోటీసులు

బిచ్కుంద, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): గురువారం గాంధీ జయంతి సందర్భంగా మాంసం విక్రయాలు చేపట్టవద్దని మున్సిపల్ కమిషనర్ ఖయ్యుం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మాంసం విక్రయదారులకు నోటీసులు అందించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రామారెడ్డి ఎస్సైని అభినందించిన ఎస్పీ


ఎస్సై లావణ్యను అభినందిస్తున్న ఎస్పీ

కామారెడ్డి టౌన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రామారెడ్డి ఎస్సై లావణ్యను ఎస్పీ రాజేష్‌చంద్ర అభినందించారు. సివిల్ ఎస్సైగా పని చేస్తూనే గ్రూప్-1లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బీసీ వెల్ఫేర్ అధికారిగా ఎంపిక కావడం సంతోషకరమని తెలిపారు. జిల్లాలో ప్రొబేషనరి పూర్తిచేసిన అనంతరం నసురుల్లాబాద్, రామారెడ్డిలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూనే గ్రూప్స్‌కు ప్రీపేర్ అయి ఉద్యోగం సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా తన ప్రతిభతో మంచి పేరు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని సూచించారు.



పల్లెల్లో.. రాజకీయ వేడి

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో రిజర్వేషన్‌లు కలిసి వచ్చినా పల్లెల్లో ఎన్నికల వేడి రాజుకుంది. ఎన్నికలు అంటే సుక్క. దసరా అంటే ముక్క. ఇప్పుడు ఈ రెండు పెద్ద పండుగలు కలిసే వచ్చాయి. ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు దసరా పండుగ సందర్భంగా లిక్కర్, మటన్ పంపిణీ చేసేందుకు సన్నాహాలు మొదలు పెట్టారు. రిజర్వేషన్‌లు కలిసి రాని బడానేతలు పక్క మండలం నుంచి పోటీ చేసేందుకు పావులు కదుపుతున్నారు. ఇలా పల్లెల్లో ఎన్నికల సందడి నెలకొంటుంది.

- కలిసొచ్చిన రిజర్వేషన్‌లతో పోటీకి సిద్ధమవుతున్న ఆశావహులు
- గెలుపే లక్ష్యంగా ఆశావహుల ఆఫర్లు
- ఎన్నికలు, దసరా కలిసి రావడంతో పల్లెల్లో జోష్
- పండుగ రోజు మటన్, మద్యం ఆఫర్
- గెలుపే లక్ష్యంగా పలువురు నేతల కసరత్తు
- రాష్ట్రనేతల ఆశీస్సుల కోసం ప్రయత్నాలు

కామారెడ్డి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో 25 మండలాలు, 532 పంచాయతీలు, 233 ఎంపీటీసీ స్థానాలు, 25 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. ముందు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తుతో జరగనున్నాయి. ఆశావహులకు రిజర్వేషన్ కలిసి వచ్చిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్‌లకు పోటీ చేయాలనుకున్న నేతలు గ్రామాల్లో అప్పుడే మందు, విందులతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఆశావహులు తమ గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఆయా రాజకీయపార్టీల్లోని ఆశావహులు ఎన్నడూ లేని విధంగా చిన్నాచితక పనులు ఉంటే మాకు చెప్పండి చేసి పెడతామంటూ వరుసలు పెట్టి మరీ పలకరిస్తు ఓటరు దేవుళ్లను మచ్చిక చేసుకుంటున్నారు. ఓటర్లకు ముక్క.. సుక్క ఆఫర్ చేస్తున్నారు. దసరా పండుగ గాంధీ జయంతి రోజున వస్తుండడంతో మద్యం దుకాణాలు మూసి ఉంటాయని ముందుగానే భారీగా మద్యం కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. దసరా రోజు తెల్లవారు జామునే ఇంటికి కిలో చొప్పున మటన్, ఆఫ్ బాటిల్ చొప్పున మద్యం పంపిణీ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. అదేవిధంగా కుల సంఘాల ఆధారంగా ఓట్లను కొల్లగొట్టేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు.

రిజర్వేషన్లతో ఆశలు గల్లంతు

రిజర్వేషన్‌లు కలిసి వస్తే జడ్పీటీసీగా పోటీ చేసి ఛైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పలువురు కీలకనేతలు ఆశించారు. అయితే రిజర్వేషన్‌లు కలిసి రాకపోవడంతో సదరు నేతలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ప్రధానంగా కామారెడ్డిలో ముగ్గురు ముఖ్యనేతలు జడ్పీటీసీగా పోటీ చేసి ఛైర్మన్ పదవికి గురిపెట్టారు. అయితే జడ్పీటీసీ స్థానం ఎస్సీకి రిజర్వ్ కావడంతో ఆ నేతలు సైలెంట్ అయ్యారు. కామారెడ్డిలో ఇలా ఉండగా ఎల్లారెడ్డిలోనూ ఓ ఇద్దరు నేతలు జడ్పీ ఛైర్మన్ పదవిని దక్కించుకునేందుకు తమ సొంత మండలంలో రిజర్వేషన్ కలిసి రాకున్నా పక్క మండలాలకు వలసవెళ్లి పోటీ చేయాలనుకుని భావిస్తున్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ జనరల్‌గా రిజర్వ్ కావడంతో పదవికి చాలా డిమాండ్ నెలకొంది. నాలుగు నియోజకవర్గాల నుంచి పలువురు ముఖ్యనేతలు ఛైర్మన్ పదవి కోసం పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ నేతలకు స్థానిక మండలంలో రిజర్వేషన్ కలిసి రాకపోవడంతో వారంతా నిరాశ చెందుతున్నారు.



విజయానికి సంకేతం దసరా

- నేడు విజయదశమి
- పాల పిట్టను చూసేందుకు.. జమ్మితో శుభాకాంక్షలు తెలుపుకునేందుకు ప్రజలు సిద్ధం
- నూతన వాహనాల కొనుగోళ్లు.. ఆలయాల్లో పూజలు
- జిల్లాలో పలుచోట్ల రావణ దహనానికి ఏర్పాట్లు

కామారెడ్డి టౌన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటాం. ఈ పండుగను గురువారం జిల్లా ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. దసరా రోజు జమ్మి వృక్షానికి పూజలు చేసి పాలపిట్టను చూస్తే శుభాలు కలుగుతాయని ప్రజలు భావిస్తారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యాపారం తదితర పనుల నిమిత్తం పట్టణాలకు వలస వచ్చినవారు. పండుగల సమయంలో స్వగ్రామాల్లోకి, బంధువుల ఇళ్లలోకి వెళ్తుంటారు. తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగలు ముఖ్యమైనవి. ఎక్కడెక్కడో స్థిరపడిన వారు సైతం స్వగ్రామాలకు ఇప్పటికే చేరుకొన్నారు. దీంతో పల్లె లు జనంతో కిటకిటలాడుతున్నాయి. దసరా పండుగ పూట కొత్త బట్టలు ధరించి పాల పిట్టలను చూడటానికి పొలాల వెంట వెళ్లడం ఆనవాయితి. పాల పిట్టను దర్శించుకున్న తరువాత ఆలయానికి వెళ్లి పూజలు చేసి తమకు అన్ని విజయాలు ప్రసాదించాలని వేడుకుంటారు. అనంతరం స్నేహితులు, బంధుమిత్రులకు జమ్మి ఆకులను పంచి ఆలింగనం చేసుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు. రైతులు దసరా పండుగ తర్వాత కోతలు మొదలుపెట్టి పంట అమ్మకాలు జరుపుతారు. అయితే ఈ సారి గాంధీ జయంతి, దసరా ఒకేరోజు రావడంతో మాంసం విక్రయాలు జరపవద్దని స్థానిక సంస్థల అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో బుధవారం రాత్రి నుంచే మాంసం తీసుకెళ్లేందుకు ప్రజలు సిద్ధమయ్యారు.

పండుగ పరమార్థం

మానవుడిలో ఉన్న కామ, క్రోధ, కోపతాపాలు వంటి చెడు లక్షణాలను అదుపులో ఉంచగలిగితే విజయం సాధించవచ్చని ఈ పండుగ పరమార్థం. చెడును వదిలి మంచి మార్గంలో నడుస్తూ మానవతా విలువలను కాపాడుతూ స్త్రీలను గౌరవించేలా ఈ పండుగ సూచిస్తోంది. పలుచోట్ల రావణదహనం చేస్తా రు. పిల్లలు మహిళలు పెద్దలు, కొత్త దుస్తులు ధరించి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ఆయుధ పూజ, వాహన పూజలు చేస్తారు.

నవరాత్రుల వెనుక మరో కథనం

మానవులు దేవతలను ముప్పు తిప్పలు పెడుతున్న మహిషాసురుడు అనే రాక్షసుడిని చంపడానికి దుర్గాదేవి అవతరించిందని ప్రతీతీ. దుర్గాదేవికి త్రిమూర్తులతో పాటు సకల దేవతలు ఆయుధాలను అందించారు. దేవతలను మానవులను ముప్పు తిప్పలు పెట్టిన మహిషాసురుడితో తొమ్మిది రోజుల పాటు భీకర యుద్ధం చేసిన పదో రోజు అతడిని వధిస్తుంది. అందుకే చెడుపై మంచి విజయం సాధించిందని విజయ దశమి జరుపుకుంటారు.

జమ్మిచెట్టు ప్రత్యేకత

పాండవులు అజ్ఞాతంలోకి వెళ్లేటప్పుడు ఆయుధాలను జమ్మిచెట్టుపై పెట్టారని పురణాలు చెబుతున్నాయి. అజ్ఞాత వనవాసాన్ని పూర్తి చేసుకొని విజయదశమి రోజున జమ్మి చెట్టుపై దాచిన ఆయుధాలను తీసి పూజించి యుద్ధానికి వెళ్లారు. యుద్ధంలో పాండవులు విజయం సాధిస్తారు. అప్పటి నుంచి జమ్మి చెట్టుకు ఆయుధాలకు వాహనాలకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. దసరా ఉత్సవాన్ని పురస్కరించుకుని రావణ సంహరణ జరిగిన అనంతరం ప్రజలు తమ తల్లితండ్రులు, అక్కాచెల్లెళ్ల దీవెనలు, పెద్దల ఆశీర్వాదాన్ని తీసుకుంటారు.


గర్గుల్‌లో రావణ దహనానికి ఏర్పాట్లు చేసిన దృశ్యం

సందడిగా మార్కెట్లు

విజయ దశమి సందర్భంగా కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో ప్రజల రద్దీతో సందడిగా మారాయి. పూలు, పండ్లు, గుమ్మడి కాయలు, కొత్త దుస్తులు, సెల్‌ఫోన్లు, వాహనాలు తదితర వస్తువులను కొనుగోలు చేసేందుకు ప్రజలు మార్కెట్లలో కలియ తిరిగారు.


కామారెడ్డిలో గుమ్మడి కాయలు కొనుగోలు చేస్తున్న మహిళలు


ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేస్తూ..


వస్త్ర దుకాణంలో..



అంతంపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ విక్టర్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

• అదనపు కలెక్టర్ విక్టర్

భిక్కనూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వరి ధాన్యం కొనుగోలు కేద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. బుధవారం మండలంలోని అంతంపల్లి విండోలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తాం. ధాన్యాన్ని కొనుగోలు కేందాల్లోనే విక్రయించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. వర్షాల నేపథ్యంలో టార్పాలిన్‌లను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్‌వో వెంకట్, డీటీ కిష్టయ్య, ఏవో నరేందర్, విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జీపీవో మల్లేషం, సిబ్బంది, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

బిచ్కుంద: వరి కొనుగోలు కేంద్రాలను ఏవో, ఐకేపీ, ఏపీఎంలు బుధవారం ప్రారంభించారు. మండలంలోని పుల్కల్, ఖత్‌గావ్, శెట్లూర్, గుండెనెమ్లి ఇతర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. వరి ఏ గ్రేడ్ రూ. 2389, బీ గ్రేడ్ రూ.2369 మద్దతు ధరలకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రాజేందర్, ఏవో అమర్‌ప్రసాద్‌తో పాటు ఏఈవో దయానంద్, పుల్కల్ సొసైటీ కార్యదర్శి సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: బాన్సువాడ మండలంలోని కోనాపూర్, రాంపూర్ తండా, పోచారం, దేశాయిపేట్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ఏపీఎం నాగరాజు, దేశాయిపేట్ సొసైటీ కార్యదర్శి మనోహర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భరత్, ఐకేపీ సిబ్బంది సాయిలు, సాయిరెడ్డి, అక్బర్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.


కోనాపూర్‌లో..

మహిశాసురమర్దిని అవతారంలో అమ్మవారు

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన బుధవారం అమ్మవారు మహిశాసుర మర్దిని అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో మండపాల వద్దకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద దాండియా ఆటలు, కోలాటాలు, గ్రామ, పుర వీధుల్లో అమ్మవారి శోభాయాత్రలతో పండగ వాతావరణం నెలకొంది.

● ఆంధ్రజ్యోతి, నెట్‌వర్క్



బాన్సువాడలో మహిశాసుర మర్దిని అవతారంలో అమ్మవారు



ఉత్తునూరులో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



వెల్లుట్లపేటలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



రావణదహన కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పోచారం

రావణ దహన ఏర్పాట్ల పరిశీలన

బాన్సువాడటౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణంలోని మినీ స్టేడియంలో దసరా పండుగ రోజున ఏటా రావణదహణ కార్యక్రమం నిర్వహిస్తారు. కాగా ఈ ఏడు గురువారం నిర్వహించనున్న రావణదహణ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఆయనతో పాటు మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు తదితరులున్నారు.

● దసరా పండుగ శుభాకాంక్షలు

బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

విజయదశమి శతాబ్ది ఉత్సవాలు

మద్నూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయంసేవక్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో డోంగ్లి మండలకేంద్రంలో బుధవారం విజయదశమి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్ఎస్ఎస్ సభ్యులు సంతోషి జి మాట్లాడుతూ.. దేశంలో ఎటువంటి సమస్యలు వచ్చినా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ముందుంటుందన్నారు. ఆపద సమయంలో ఆదుకోవడంతో పాటు దేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేస్తుందన్నారు.

నేడు ఆర్యసమాజ్ ఆవరణలో యజ్ఞం

మద్నూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రతి ఏడాది నిర్వహించే విజయదశమి వేడుకలకు ఆర్య సమాజ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్య సమాజ్ ప్రతినిధులు రాజేందర్ గోజే, సోపాన్ రావు వెల్లడించారు. గురువారం విజయదశమి సందర్భంగా ఆర్య సమాజ్ భవన్ నుంచి సాయంత్రం శోభాయాత్ర ఉంటుందని, ఎల్లమ్మ గుట్ట ప్రాంతంలో రావణ దహన కార్యక్రమం జరిగిన అనంతరం ముగుస్తుందని తెలిపారు. ఉదయం ఆర్య సమాజ్ ప్రాంగణంలో యజ్ఞ కార్యక్రమాలను నిర్వహిస్తామని, సనాతన ధర్మం పాటించే ప్రతి ఒక్కరు యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. సాయంత్రం రావణ దహన కార్యక్రమానికి వేలాదిమంది తరలిరానున్న నేపథ్యంలో ప్రతి ఏడాది లాగే రావణ బొమ్మను తయారుచేసి రావణ దహనానికి ఏర్పాట్లుచేశామన్నారు.

జీపీవోల నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటున్న కార్యదర్శులు

సదాశివనగర్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండల గ్రామ పాలన అధికారుల నూతన కార్యవర్గాన్ని బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా గ్యార సాయిలు(యాచారం), ఉపాధ్యక్షుడిగా కారంపూరి శ్రీనివాస్ (సదాశివనగర్), ప్రధాన కార్యదర్శిగా సంఘి స్వామి(భూంపల్లి), సంయుక్త కార్యదర్శిగా మన్నె మౌనిక (కుప్రియాల్), కోశాధికారిగా ముదాం శ్రీకాంత్(మర్కల్), సలహాదారులుగా నవీన్(జనగామ), బాలకృష్ణ (అడ్లూర్ ఎల్లారెడ్డి), కుంట రాజేశ్వర్(ఉత్నూర్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు బాధ్యతయతంగా పనిచేస్తామన్నారు. ఈసీ సభ్యులు అనీల్‌కుమార్, రమేష్, ఆకారం బాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు షురూ

మద్నూర్, జుక్కల్, బీర్కూర్, నసురుల్లాబాద్, నిజాంసాగర్, ఎల్లారెడ్డి, అక్టోబరు 1 (ఆంధ్ర జ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఏపీఎం జగదీష్ తెలిపారు. డోంగ్లి మండలంలోని కుర్లా, ఎంబుర, మదన్ హిప్పర్గ, మద్నూర్ మండలంలోని సుల్తాన్‌పేట్, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ-గ్రేడ్ రకం రూ.2389, కామన్ రకం రూ.2369 ఉంటుందని వెల్లడించారు.

● జుక్కల్ మండలం కండేబల్లూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ ఐకేపీ ఏపీఎం గంగారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు పూర్ణమ్మ, శాంతమ్మ, సీసీలు సంజు, తుకారం రాములు రైతులు పాల్గొన్నారు.

● బీర్కూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం బీర్కూర్, బరంగ్ ఏడ్గి, కిష్టాపూర్, చించొల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను విండో సీఈఓ విఠల్ ప్రారంభించారు. ఐకేపీ ఆధ్వర్యంలో భైరాపూర్, కిష్టాపూర్, తిమ్మాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ సాయిభుజంగరావు ప్రారంభించి పలు సూచనలు చేశారు.

● నస్రులాబాద్ మండలం మైలారంలో సొసైటీ కార్యదర్శి నరేందర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

● ఎల్లారెడ్డి సొసైటీ ఆధ్వర్యంలో గండిమాసానిపేట్ వద్ద ఆర్డీవో పార్థసింహారెడ్డి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

● నిజాంసాగర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అచ్చంపేట, ఆరేడు, గోరుగల్లు, మంగళూరు, నర్సింగ్ రావు పల్లి, వెంగళూరు గ్రామాలలో సంఘ సీఈవో సంగమేశ్వర్ గౌడ్ ప్రారంభించారు. ఇందిరా కాంతి పథకం కింద బంజపల్లి, సుల్తాన్‌నగర్, మాగి గ్రామాల్లో ఐకేపీ ఏపీఎం ప్రసన్న రాణి ప్రారంభించారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- భద్రకాళీ
ప్రియ 35- లిటిల్ హార్ట్స్
దర్శన్- మిరాయి

బాన్సువాడ

మహేశ్వరి	ఓజీ
వెంకటేశ్వర	కిష్కింధపురి

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230


చెరువులో పడి వృద్ధుడి మృతి


లింగంపేట, అక్టోబర్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన జోగిని చిన్న మల్లయ్య(62) ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి మృతిచెందినట్లు ఎస్సై ప్రదీప్ కుమార్ తెలిపారు. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లయ్య కొంతకాలంగా బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లాడు. బతుకమ్మ పండుగకు వచ్చి భార్యతో డబ్బుల విషయంలో గొడవ జరగగా ఈనెల 30న తన పెద్ద కొడుకు వద్దకు రంగంపేటకు వెళ్లాడు. తిరిగి వచ్చి ఐలాపూర్ చెరువు గట్టుపై బట్టలు ఉతుకుంటుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.




















విజయ దశమి శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజావాణి
వినిపిస్తూ ప్రజల పక్షాన నిలిచి
వినూత్న రీతిలో సమాచారం అందిస్తున్న
ఆంధ్రజ్యోతి దినపత్రిక 23వ వసంతంలోకి
అడుగిడుతున్న శుభ సందర్భంగా
హార్దిక శుభాకాంక్షలు... అలాగే జిల్లా ప్రజలకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,
పాత్రికేయులకు,
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
శ్రీ ఆశీష్ సంగ్వాన్ గారు
జిల్లా కలెక్టర్
శ్రీ విక్టర్ గారు
జిల్లా అదనపు కలెక్టర్
కామారెడ్డి జిల్లా ప్రజలు


విజయ దశమి శుభాకాంక్షలు
అక్షర సమరంలో ప్రజలమన్ననలు
పొందుతు 23వ వసంతంలోకి
అడుగుపెడుతున్న ఆంధ్రజ్యోతి దినపత్రికకు
మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, అధికారులకు, అనధికారులకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
అభినందనలతో...
మామిండ్ల లక్ష్మీ
మాజీ మున్సిపల్ చైర్ పర్సన్
మాజీ జడ్పీటీసీ, కామారెడ్డి
మామిండ్ల అంజయ్య
మాజీ సర్పంచ్
మాజీ సింగిల్ విండో చైర్మన్


విజయ దశమి శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలను చైతన్యం
చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ అక్షర సమరం
సాగిస్తున్న ఆంధ్రజ్యోతి దినపత్రిక
యాజమాన్యానికి, పాత్రికేయులకు, పాఠకులకు
23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.. జిల్లా ప్రజలకు,
రైతులకు, నాయకులకు, అధికారులకు,
విజయ దశమి, దీపావళి
శుభాకాంక్షలు
కామారెడ్డి పట్టణ ప్రజలు


విజయ దశమి శుభాకాంక్షలు
అక్షరమును ఆయుధముగా మలుచుకుని
జనహృదయాల్లోకి చొచ్చుకుపోయిన
ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు
బతుకమ్మ, దసరా & దీపావళి
శుభాకాంక్షలు
శుభాకాంక్షలతో...
చలసాని సుధీర్
PACS చైర్మన్, నాచుపల్లి


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగిరెడ్డి పేట మండల ప్రజలకు, టీడీపీ నాయకులకు,
కార్యకర్తలకు, అధికారులకు, రైతులకు
దసరా, దీపావళి శుభాకాంక్షలు
అభినందనలతో...
దివిటి రాజ్‌దాస్
మాజీ ఎంపీపీ,
టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి
నాగిరెడ్డిపేట
జగ్గీ జయరాజ్
మాజీ జడ్పీటీసీ
టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి
నాగిరెడ్డిపేట
రామకృష్ణ
మండల టీడీపీ అధ్యక్షులు
నాగిరెడ్డిపేట
కలాలి మోహన్‌గౌడ్
మండల టీడీపీ ప్రధానకార్యదర్శి
నాగిరెడ్డిపేట
తెలుగు దేశం పార్టీ, నాగిరెడ్డిపేట మండలం


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగిరెడ్డిపేట మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు,
అనధికారులకు, నాయకులు
దసరా, దీపావళి శుభాకాంక్షలు
అభినందనలతో...
సందీప్
సీ.ఈ.వో
డైరెక్టర్లు
మరియు
సిబ్బంది
దుందిగల్ల నర్సింలు
పీఏసీఎస్ అధ్యక్షులు, మాల్తుమ్మెద
శ్రీమతి కిచ్చయ్యగారి క్రిష్ణవేణి
ఉపాధ్యక్షురాలు
పీఏసీఎస్ మాల్తుమ్మెద, మం॥ నాగిరెడ్డిపేట


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగిరెడ్డిపేట మండల ప్రజలకు, రైతులకు,
అధికారులకు,అనధికారులకు, నాయకులు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
అభినందనలతో...
ఫర్టిలైజర్ అసోసియేషన్
గోపాల్ పేట్, మం॥ నాగిరెడ్డిపేట.


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగిరెడ్డి పేట మండల ప్రజలకు, అధికారులకు, రైతులకు
దసరా, దీపావళి శుభాకాంక్షలు
ప్రభాకర్ చారి
ఎంపీవో, నాగిరెడ్డిపేట
పంచాయతీ కార్యదర్శులు :
వెంకట్ రాములు- అచ్చయపల్లి, శ్రావంతి - ఆత్మాకూర్, మమత- బంజారతాండ,
అనిత- బెజ్జం చెరువుతాండ, సంతోష్ కుమార్- బోల్లారం, సురేందర్ - చీనూర్,
రమేష్ - ధర్మారెడ్డి, సంతోష్ కుమార్- గోలి లింగాల్, రాజు- గోపాల్‌పేట్,
శంకర్ - జప్తిజానకంపల్లి, అశోక్ - మాల్తుమ్మెద, సుభాష్ రెడ్డి - మాసానిపల్లి, రవీందర్- మాటూర్,
ప్రవిత - మెల్లకుంటతాండ, కార్తిక్ కుమార్- నాగిరెడ్డిపేట, భాస్కర్ - పోచారం,
జానకి - రాఘవపల్లి, అజీముద్దీన్ - వదల్‌పర్తి, రజిత - వెంకంపల్లి, వరేష్ కుమార్ - వాడి
పంచాయతీ కార్యదర్శులు
నాగిరెడ్డిపేట మండలం


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు, అనధికారులకు,
నాయకులు దసరా దీపావళి శుభాకాంక్షలు
వి. ప్రతాప్ రెడ్డి
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,
నాగిరెడ్డిపేట
కాశీ నారాయణ
మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు
ఎర్రారెడ్డి
ఉమ్మన్నగారి మనోహర్‌రెడ్డి
రాష్ట్ర జడ్పీటీసీల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి
మాజీ జడ్పీటీసీ, నాగిరెడ్డిపేట
గుర్రాల సిద్ధయ్య
బీఆర్ఎస్ పార్టీ మండల
అధ్యక్షుడు, నాగిరెడ్డిపేట
టేకులపల్లి వినీత
మాజీ ఎంపీపీ, నాగిరెడ్డిపేట
మోతె శ్రీనివాస్
మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు,
మాజీ ఎంపీటీసీ, ఆత్మకూర్
కంచనపల్లి మాధవి
మాజీ ఎంపీటీసీ, నాగిరెడ్డిపేట
గుర్రాల సుశీల
మాజీ ఎంపీటీసీ, చీనూర్
ధారబోయిన కృష్ణ
మాజీ సర్పంచ్ జలాల్‌పూర్
గడీల వెంకట్ రాంరెడ్డి
మాజీ సర్పంచ్, రాఘవపల్లి
బిట్ల మురళి
మాజీ సర్పంచ్, గోలిలింగాల్
వంజరి సునీత
మాజీ సర్పంచ్, గోపాల్‌పేట్
కిచ్చన్నగారి సునీత
మాజీ సర్పంచ్, నాగిరెడ్డిపేట
బీఆర్ఎస్ పార్టీ నాయకులు - నాగిరెడ్డిపేట మండలం


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగిరెడ్డిపేట మండల ప్రజలకు, రైతులకు,
అధికారులకు, అనధికారులకు, నాయకులు
దసరా, దీపావళి శుభాకాంక్షలు
టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు,
కంప్యూటర్ ఆపరేటర్‌లు
ఉపాధి హామీ సిబ్బంది
నాగిరెడ్డిపేట మండలం


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగిరెడ్డిపేట మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు, అనధికారులకు, నాయకులు
దసరా, దీపావళి శుభాకాంక్షలు
అభినందనలతో...
ఆకిడి గంగారెడ్డి
పీఏసీఎస్ అధ్యక్షులు, తాండూర్ కిచ్చన్నపేట
మిద్దె బాబురావు
ఉపాధ్యక్షులు
మురళి సీ.ఈ.వో
డైరెక్టర్లు మరియు సిబ్బంది
పీఏసీఎస్ తాండూర్ కిచ్చన్నపేట, మం॥ నాగిరెడ్డిపేట


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగిరెడ్డిపేట మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు,
అనధికారులకు, నాయకులకు,
దసరా, దీపావళి శుభాకాంక్షలు..
శ్రీనివాస్ రావు
తహసీల్దార్, నాగిరెడ్డిపేట
ప్రభాకర్ చారి
ఎంపీవో
నాగిరెడ్డిపేట
భార్గవ్ గౌడ్
ఎస్సై
నాగిరెడ్డిపేట
ఇంద్రసేన్
మండల ప్రత్యే అధికారి,
ఏడీఏ, మాల్తుమ్మెద
డా॥రవికుమార్
పశువైద్యాధికారి
నాగిరెడ్డిపేట
డా॥ సృజన్ కుమార్
పీహెచ్‌సీ
నాగిరెడ్డిపేట
వాసుదేవ్
ఎఫ్ఆర్‌వో
నాగిరెడ్డిపేట
రాంనారాయణ గౌడ్
ఐకేపీ ఏపీఎం
నాగిరెడ్డిపేట
రవి కుమార్
డిప్యూటీ ఎఫ్ఆర్‌వో
నాగిరెడ్డిపేట
రాంప్రసాద్
ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్
నాగిరెడ్డిపేట
పెద్దయ్య
ఏఈ, పీఆర్
నాగిరెడ్డిపేట
సాయి కిరణ్
ఏవో
నాగిరెడ్డిపేట
రాజ్ కుమార్
ఏఈ, ఆర్‌డబ్ల్యుఎస్
నాగిరెడ్డిపేట
భాస్కర్ రెడ్డి
ఎంఈవో
నాగిరెడ్డిపేట
మొహ్మద్
ఆర్.ఐ.
నాగిరెడ్డిపేట
ఎన్. సాయిలు
జూనియర్ అసిస్టెంట్
నాగిరెడ్డిపేట
కిష్టయ్య
పంచాయతీ కార్యదర్శి
అక్కంపల్లి
కె. సాయిలు
ఉపాధిహామీ ఏపీవో
నాగిరెడ్డిపేట
మల్లికార్జున్
పంచాయతీ కార్యదర్శి
జలాల్‌పూర్
తిరుపతి
పంచాయతీ కార్యదర్శి
తాండూర్
వనజ
పంచాయతీ కార్యదర్శి
లింగంపల్లి కలాన్
ఎన్. రాములు
హెచ్‌డబ్ల్యువో
నాగిరెడ్డిపేట
ప్రభుత్వ అధికారులు నాగిరెడ్డిపేట మండలం


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు, నాయకులు
దసరా, దీపావళి శుభాకాంక్షలు
బి. శ్రీధర్ గౌడ్
మండల కాంగ్రెస్ అధ్యక్షులు
మాజీ సర్పంచ్, ధర్మారెడ్డి
గద్దం బాల్ రెడ్డి
మాజీ సర్పంచ్ - ఆత్మకూర్
పెద్దన్నగారి కృష్ణారెడ్డి
మాజీ సర్పంచ్ - మాటూర్
కోనేరుగారి కుమార్
మాజీ సర్పంచ్ - లింగంపల్లి కలాన్
అకిరెడ్డిగారి విజిత
మాజీ సర్పంచ్ - పోచారం
ఆరె అనూష
మాజీ సర్పంచ్ - వాడి
బండా లక్ష్మీ
మాజీ సర్పంచ్ - అక్కంపల్లి
కొంపల్లి శైలజ
మాజీ సర్పంచ్ - అచ్చయ్యపల్లి
ఇమిడిశెట్టి వీణా
మాజీ సర్పంచ్ - బొల్లారం
మునిగెపల్లి గంగామణి
మాజీ సర్పంచ్ - తాండూర్
బారాది ప్రతిభ
మాజీ సర్పంచ్ - మాల్తుమ్మెద
కేశిలి
మాజీ సర్పంచ్ -మెల్లకుంట తాండ
మండల తాజామాజీ సర్పంచ్‌లు - నాగిరెడ్డిపేట


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు,
రైతులకు, అధికారులకు,
అనధికారులకు,
నాయకులు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
బి. శ్రీధర్ గౌడ్
మండల కాంగ్రెస్ అధ్యక్షులు
రాంచంద్రా రెడ్డి
మాజీ అధ్యక్షులు : పీఏసీఎస్
మాల్తుమ్మెద
శ్రీనివాస్ రెడ్డి
మండల కాంగ్రెస్ వర్కింగ్
ప్రెసిడెంట్
వి. విఠల్ రెడ్డి
మాజీ సర్పంచ్
నాగిరెడ్డిపేట
బోదనం సుధాకర్
మండల కాంగ్రెస్
ఉపాధ్యక్షులు
దివిటి కిష్టయ్య
మండల కాంగ్రెస్ పార్టీ
ప్రధాన కార్యదర్శి
శ్రీరాం గౌడ్
మండల యూత్ కాంగ్రెస్
అధ్యక్షులు
సురేందర్ గౌడ్
నియోజకవర్గ యూత్ కాంగ్రెస్
ప్రధాన కార్యదర్శి
మురళి గౌడ్
మండల కాంగ్రెస్ పార్టీ
నాయకులు
కాంగ్రెస్ పార్టీ నాయకులు - నాగిరెడ్డిపేట మండలం